దొంగలను పార్టీలోకి చేర్చుకుంటే నా లాంటి కార్యకర్తలు చచ్చిపోతారు

-చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజీత్‌రెడ్డిపై తనదైన శైలిలో చురక

-సిఎం రెవంత్‌రెడ్డితో నాకు ఎలాంటి విభేదాలులేవని స్పష్టం

-మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం

సిఎం క్యాంపు కార్యాయలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

చేవెళ్ళ, మార్చి 26, ప్రభాతవార్త

కాంగ్రేస్ పార్టీ డోర్..తెరుస్తాం..డోర్ తెరుస్తామని.. కాంగ్రేస్ పార్టీకి మోసం చేసిన దోంగలను పార్టీలోకి తీసుకుని టికెట్‌లను కెటాయిస్తే నా లాంటి కార్యకర్తలు చచ్చిపోయో ప్రమాదం ఉందని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల్లో భాగంగా మంగళవారం సిఎం రెవంత్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య కార్యకర్తల సమావేశానికి సిఎం రెవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,ఎంపి రంజీత్‌రెడ్డి,పగిరి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తాండూరు ఏమ్మేల్యే మనోహర్‌రెడ్డి, చేవెళ్ళ నియోజక వర్గ ఇంచార్జి బీంభత్, జడ్పి చైర్మన్ అనితారెడ్డిలతో పాటు పలువురు పాల్గోన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ మాజీ ఏమ్మేల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డిని తీసుకుని పరిచయం చేసి ఇంటింటికి తీసుకు వెళ్లి బిర్యానితో విందును ఇస్తామన్నారు.కాంగ్రేస్‌కు ద్రోహం చేసిన దోంగలను కూడ లోపలికి పిలిచి అందలం ఎక్కిస్తే పార్టీ కోసం పనిచేసిన నాయకులు,కార్యకర్తలు చచ్చిపోతారన్నారు.చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి గత ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను ఓటగోట్టేందుకు ఎంతగానో కృషి చేసిన ప్రతి ఒక్కరికి తెలుసునని, కాని సిఎం రెవంత్‌రెడ్డి అదేశాలను పాటిస్తామన్నారు. సిఎం రెవంత్‌రెడ్డి నాకు పడదని, విబేదాలున్నాయని, నియోజకవర్గంలో నాయకులు గుస గుసలాడుకుంటున్నారని, మెము ఇద్దరం మంచి మిత్రులమని చేప్పిన నమ్మటంలేదన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రేస్ అభ్యర్థి రంజీత్‌రెడ్డిని గెలిపించుకుంటామన్నారు.

ఇబ్రహీంపట్నం తైబజార్ వేలానికి ఒక్కరు రాలే

ఇబ్రహీంపట్నం, మార్చి 26, ప్రభాతవార్త:

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో తైబజార్ వేలానికి మున్సిపల్ పాలకవర్గం నోటీఫికేషన్ విడుదల చేసింది. వేలానికి ప్రజలు ఒక్కరు కూడ ఆసక్తి చూపకపోవడంతో ఇప్పటికి మూడు సార్లు వేలాన్ని మున్సిపల్ అధికారులు వాయిదా వేసుకుంటూ వచ్చారు. కొత్తగా ఈ నెల 30న మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు తైబజార్ వేలాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు మరోసారి నోటిఫికేషన్ విడుదల చేసారు.

కస్టోడియం భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

-జిల్లా కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందజేసిన మండల దేవేందర్‌గౌడ్

-కస్టోడియం భూముల వివరాలను జిల్లా విలేకరులకు తెలియజేసిన వైనం

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని గోడును వ్యక్తం చేస్తున్న మండల దేవేందర్‌గౌడ్ దృశ్యం

కస్టోడియం భూములలో ప్రభుత్వ భూమి బోర్డు ఉన్న కొందరు అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న దృశ్యం

కస్టోడియం భూములను అక్రమంగా జెసిబితో పొదలను తొలగిస్తూ చదును చేస్తున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 26, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా పరిధిలోని కాప్రా మండలంలో ఉన్న కస్టోడియం భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని, ఆ భూముల్లో కొందరు ఆక్రమణలకు దిగి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని, ఈ కస్టోడియం భూములతో తనకు సంబంధం లేదని కొందరు వ్యక్తులు తనపై బెదిరింపులకు దిగుతున్నారని తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, వారిపై తగు చర్యలు తీసుకోవాలని, ఆభూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని మండల దేవేందర్‌గౌడ్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కాప్రా మండలంకు సంబంధించిన కస్టోడియం భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కలెక్టరేట్‌లో అధికారులను కలిసి వినతిపత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగ ఆయన కలెక్టరేట్ వద్ద జిల్లా విలేకరులతో మాట్లాడుతూ కస్టోడియం భూములకు సంబంధించి వివరాలను తెలియజేశారు. ఈ కస్టోడియం భూముల విషయంపై కొందరు తనపై, తన కుటుంబ సభ్యులపై బెదిరింపులకు దిగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాప్రా మండల పరిధిలోని సర్వేనెంబర్లు 9,11,47,140,143,151,153,676,677లలో మొత్తం 90ఎకరాల 08గుంటల కస్టోడియన్ భూములుగ రెవెన్యూ రికార్డుల ప్రకారం ఉన్నట్లు మండల దేవేందర్‌గౌడ్ తెలిపారు. కొందరు వ్యక్తులు మండల కుటుంబీకులు న్యాయస్థానంలను ఆశ్రయించగ 2011 జూన్ 3వ తేదీన వాటిపై విచారించిన ఉన్నత న్యాయస్తానం కొట్టివేసిందని ఆయన వివరించారు. కాందీశీకుల భూములు (కస్టోడియం) వారసులు ప్రైవేట్ వ్యక్తులకు కొంత భూమిని విక్రయించగ గతంలోనే నివాసాలు వెలిసినట్లు ఆయన తెలిపారు. మిగతా69ఎకరాల21 గుంటల భూమి ఏవాక్యు భూమి ఇప్పటికీ ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నట్లు వివరించారు. కస్టోడియం భూములపై కాప్రాకు చెందిన మండల కుటుంబానికి సంబంధించిన కొందరు వ్యక్తులు వేసిన పలు కేసులను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసినట్లు ఆయన తెలిపారు. కొట్టి వేసిన విషయాలను తమకు తెలుపకుండ మా కుటుంబం నుంచి శరత్‌చంద్రారెడ్డి జిపిఎ తీసుకున్నట్లు, మండల కుటుంబ సభ్యుల్లో వివాదాలు, విభేదాలు ఉన్నట్లు గొడవ పడినట్లుగ సృష్టించారని అన్నారు. పోలీసులను,రెవెన్యూ అధికారులను, ఇళ్లు నిర్మించుకున్న యజమానులను బ్లాక్ మెయిల్ చేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. మండల కుటుంబీకులకు ఈ భూములపై ఎలాంటి హక్కులు లేనప్పటికీ మండల కుటుంబీకుల నుంచి జిపిఎ జిపిఏ తీసుకున్నట్లు ఇందులో తాను ఒకడిని అని, మిగతా ఇద్దరు జిపిఎ చేసిన వారు మృతిచెందారని మృతిచెందితే ఆ జిపిఎ చెల్లదని ఆయన అన్నారు.

నాకు కస్టోడియం భూములతో ఎలాంటి సంబంధం లేదని, ప్రభుత్వం కస్టోడియం (కాంధీశీకుల) ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని, ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని మండల దేవేందర్‌గౌడ్ జిల్లా కలెక్టర్‌ను, ప్రభుత్వాన్ని కోరారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

షాద్‌నగర్, మార్చి 26, (ప్రభాతవార్త) :

ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామ శివారులోని తాళ్ల చెరువులో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం మధ్యాహ్నం గ్రామంలోని తాళ్ల చెరువులో చేపల వేటకు వెళ్లాడని స్థానికులు చెపుతున్నారు. రాత్రి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు అతని ఆచూకి కోసం గాలించారు. మంగళవారం ఉదయం చెరువులో గాలించగా మృతదేహం లభించింది. మృతి చెందింది రమేష్‌గా గుర్తించారు. రమేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇదే చెరువులో గతంలో కూడా చాలా మంది మృతి చెందినట్లు గ్రామస్థులు వాపోతున్నారు. ఇకనైనా ప్రభుత్వం చెరువు వద్దకు వెళ్లకుండా పటిష్టమైన చర్యలు చేపట్టి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

ఉదయం రెక్కీ... చీకటి పడితే లూటీ..

- జిల్లాలో అంతరాష్ట్ర దొంగల ముఠా ఆగడాలు

- వారీ ఆటలు కట్టించిన షాద్‌నగర్ పోలీసులు

- వివరాలు వెల్లడించిన శంషాబాద్ డీసీ నారాయణరెడ్డి

- ఇద్దరి అరెస్టు రిమాండ్‌కు తరలింపు, 30 తులాల బంగారం స్వాధీనం

షాద్‌నగర్, మార్చి 26, (ప్రభాతవార్త) :

రోడ్డు సమీపంలో తాళం వేసిన ఇండ్లే ముఠా టార్గెట్.... ఉదయం అంతా రెక్కీ చీకటి పడితే చాలు ఇల్లు లూటీ చేస్తారు ఈ అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా... ఎట్టకేలకు షాద్‌నగర్ పోలీసులు చాకచక్యంతో దొంగల ముఠా ఆటలు కట్టించి కటకటాలకు పంపించారు. ఆ కేసుకు సంబంధించిన వివరాలు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి వివరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జిల్లాలో షాద్‌నగర్‌తో పాటు ఆమనగల్లు, కడ్తాల్, మహేశ్వరం, ఫహాడీషరీఫ్, కేశంపేట, నందిగామ, కందుకూరు తదితర ప్రాంతాల్లో ఇప్పటి వరకు 23 దొంగతనాలు చేశారని ఈ మేరకు ఆయా పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయని ఆయన వివరించారు. రాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు ఈ ముఠా దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లా వైజాపూర్ గ్రామానికి చెందిన ప్రధాన నింధితుడు రాజీవ్‌శంకర్ పవర్, అదేవిధంగా నాగపూర్‌కు చెందిన అజయ్‌సర్కస్ పవర్, తుల్జాపూర్‌గ్రామానికి చెందిన

రికవరి అయిన బంగారు అభరణాలను చూపిస్తున్న డీసీపీ, తదితరులు

అమూల్ అలీయాస్ షిండే, వైజపూర్ తాలూకా గొల్వడి గ్రామానికి చెందిన పవన్ మచీంద్ర, నాగపూర్ గ్రామానికి చెందిన ఎల్వాతీలు 5 మంది కలిసి ఒక ముఠాగా ఏర్పాడి దొంగతనాలకు పాల్పడుతున్నారని డీసీపీ వివరించారు. ఈనెల 14న సాంకేతిక సాక్ష్యాధారాలతో ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించి 30 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. రికవరీ అయిన బంగారాన్ని కోర్టు ద్వారా బాదితులకు అందజేస్తామన్నారు.

కేసు చేదించిన పోలీసులకు రివార్డు.

అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేయడంలో చాకచక్యం చూపించిన పోలీసులకు డీసీపీ నారాయణరెడ్డి రివార్డులను అందజేశారు. అడిషనల్ డీసీపీ రామ్‌కుమార్, సైబరాబాద్ క్రైమ్ డీసీపీ నర్సింహ్మా, అడిషనల్ డీసీపీ నర్సింహ్మారెడ్డి, సీసీఎస్ ఏసీపీ శశాంకరెడ్డి, షాద్‌నగర్ ఎసీపీ రంగస్వామి పర్యావేక్షణలో పట్టణ సీఐ ప్రతాప్‌లింగం, సీసీఎస్ శంషాబాద్ సీఐ పవన్, సీఐ అవినాష్, డీఐ రామ్‌రెడ్డి, సీసీఎస్ సిబ్బంది ఏఎస్ఐ సత్యనారాయణరెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ దశరథ్, మహేందర్‌కుమార్ ఆధ్వర్యంలో కేసును చేదించడం జరిగిందని ఈ సందర్భంగా డీసీపీ మీడియాకు వివరించారు. ప్రతిభ కనబర్చిన మోహన్ యాదగిరి, జాకీర్, రాజు, రఫీ, తదితర పోలీస్ సిబ్బందికి సీపీడీ చేతులమీదుగా రివారునడ అందజేశారు.

చెంగిచెర్లను సందర్శించిన జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యుడు హుస్సేనీ నాయక్

-భాద్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం

చెంగిచెర్లలో మాట్లాడుతున్న జాతీయ ఎస్‌టి కమీషన్ సభ్యుడు బానోతు హుస్సేనీ నాయక్

బోడుప్పల్ మార్చి 26 (ప్రభాతవార్త) :

బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని చెంగిచెర్ల మేకల మండి వద్ద మశీదు సమీపంలో జరిగిన సంఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్‌టి కమీషన్ సభ్యుడు బానోతు హుస్సేన్ నాయక్ పోలీసులను ఆదేశించారు. మంగళవారం ఉదయం సంఘటనా స్థలానికి చేరుకున్న ఆయన బాధితులను పరామర్శించారు. సంఘటనకు సంబంధించిన వివారాలు అడిగి తెలుసుకున్నారు. బాధ్యులపై అట్రాసిటీ కేసు, హత్యాయత్నం కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని అన్నారు. అకారణంగా మహిళలు, పిల్లలపై దాడులు చేయడం అన్యాయమన్నారు. ఎవరైన స్వార్థ ప్రయోజనాల కోసం దాడులను ప్రోత్సహిస్తే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. బోడప్పల్ మున్సిపల్ కార్పోషన్ బిజెపి ప్రధాన కార్యదర్శి ఏర్పుల మహేష్ మాట్లాడుతూ స్థానికులందరూ కలిసి ఉండాలని సూచించారు. ఎవరైనా నాయకులు రెచ్చగొట్టినా సంయమనం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్‌టి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డా. కళ్యాణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి నేనావత్ రవినాయక్ స్థానికి నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

-మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్

-లోకసభ ఎన్నికల కోసం సిద్దం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 26, ప్రభాతవార్త

లోకసభ ఎన్నికల సందర్భంగ పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఎన్ఐసి, విసి హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి ఎన్నికల నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి పూర్తి చేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, 2425పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 13,226మందిని మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బందిని కేటాయించటం జరిగిందన్నారు. అందులో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులు ఉన్నట్లు తెలిపారు. ర్యాండమైజేషన్ ద్వారా నియమించిన వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని కలెక్టర్

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్‌ను పూర్తి చేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అదనపు కలెక్టర్, డిఆర్ఓ, అధికారులు,తదితరులు

తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్ఓ హరిప్రియ, డిఇఓ విజయకుమారి,జిల్లా బిసి సంక్షేమ అధికారి కేశురామ్, ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భూముల వేలం పాట ద్వారా దేవాలయానికి రూ.7.75లక్షలు

దేవాలయం భూములు వేలం వేస్తున్న నిర్వహకులు

కొందుర్గు, మార్చి 26, (ప్రభాతవార్త) :

స్థానిక శ్రీ లక్ష్మీనర్సింహ్మా స్వామి దేవాలయానికి సంబంధించిన వ్యవసాయ భూములను సాగు చేయుటకై మంగళవారం నిర్వహించిన వేలం పాట ద్వారా 7.75 లక్షలు ఆధాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ తెలిపారు. కొందుర్గు లో మంగళవారం దేవాలయంకు సంబంధించిన 112 ఎకరాల భూమిని కౌలుకు గాను వేలంపాట నిర్వహించగా ఆసక్తి గల రైతులు 7.75లక్షలకు వేలంలో భూమిని దక్కించుకున్నారని తెలిపారు. ఆ రైతులు రెండు రోజుల్లో డబ్బులను చెల్లించాలని, లేనియెడల రెండో స్థానంలో ఉన్న రైతులకు భూమిని కౌలుకు ఇస్తామని ఆయన వివరించారు. గంగన్నగూడెం శివారులో గల భూముల వేలం పాట వాయిదా పడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి, అర్చకులు రాజేశ్వరస్వామి రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అడుగంటుతున్న భూగర్భ జలాలు ఎండుతున్న పంటలు

నీరు లేక ఎండిన వరిపంట.

బొంరాస్‌పేట్,మార్చి26,ప్రభాతవార్త ఃి

బొంరాస్‌పేట్,దుద్యాల్ మండలాల పరిధిలో ఉన్న పలుగ్రామాలలో గత వర్షాకాలంలో అశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో బోరుబావులలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి.దీంతో వరి పంటలు చేతికి వచ్చే సమయంలో నీరు అందక ఎండిపోతున్నాయి.బాపల్లితాండ గ్రామపంచాయతీ పరిధిలో వికారాబాద్ జిల్లా ఎల్ఎచ్‌పిఎస్ అధ్యక్షులు సూర్యనాయక్ రైతులు సాగుచేస్తున్న వరిపంటలను పరిశీలించారు.మూడవత్ పాండునాయక్ రెండు ఎకరాల వరిపంట సాగుచేయడం జరిగింది భూగర్భ జలాలు తగ్గడంతో ప్రస్తుతం సగం పొలంకు కూడా సాగునీరు అందడంలేదు.వరిపంట సాగుకు కూలీలు,ట్రాక్టర్, ఎరువుల ఖర్చులు కూడా రానిపరిస్థితి ఏర్పాడిందని రైతు తన ఆవేదనను వ్యక్తం చేశాడు.కొత్తగా బోరుబావిని ఏర్పాటు చేసుకుందాం అనుకుంటే నీళ్ళు వస్తాయే లేదో పంటనష్టంతోపాటు బోరుబావి కోసం లక్ష రూపాయాల అప్పు భారం అవుతుందన్నారు.సాగునీరు అందక ఎండిపోతున్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గోన్నారు.

చేవెళ్లగడ్డపై కాషాయజెండా ఎగరాలి

-బిజెపి ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి

పూడూరు మండలం మన్నేగూడలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి తదితరులు

పూడూరు, మార్చి 26, ప్రభాతవార్త :

పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై విజయం సాధించి కాషాయజెండాను ఎగురవేసేలా కృషి చేయాలని భారతీయ జనతాపార్టీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం పూడూరు మండలం పరిధిలోని మన్నేగూడలో జరిగిన మండలస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరాయని,ప్రస్తుతం ప్రజలు బిజెపివైపు చూస్తున్నారన్నారు.ఇతర పార్టీలనుండి బిజెపిలోకి వచ్చేవారిని చేర్చుకుంటే కార్యకర్తలు అభ్యంతరం చెప్పరాదని సూచించారు.గతంలో తాను ఎంపిగా ఉన్నసమయంలో ప్రతిగ్రామాన్ని చుట్టేసి సమస్యల పరిష్కారానికి కృషిచేశానని,ప్రస్తుతం ఉన్న ఎంపి ఒక్కసారికూడా గ్రామాలను సందర్శించిన పాపాన పోలేదన్నారు.ఈ నెల 28వతేదీన తాను చేపట్టే బస్సు యాత్ర శంషాబాద్ అమ్మపల్లి గుడివద్ద ప్రారంభమై పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు,మిట్టకంకల్ గ్రామ శివారుకు చేరుకొని కంకల్‌మీదుగా పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పర్యటిస్తుందని, ఇట్టి యాత్రలో పార్టీ కార్యకర్తలు భారీఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లాపార్టీ అధ్యక్షుడు మధవరెడ్డి,చెవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం,మండల పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి,ఫిలీం సెన్సార్‌బోర్డు సభ్యులు మల్లేశం,జిల్లా పార్టీ నాయకులు వివేకెరెడ్డి,పరమేశ్వర్‌రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి రవీందర్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి,సీనియర్ నాయకులు వెంకటయ్య, శ్రీనివాస్‌చారి,మాధవీగౌడ్ ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప లారీ పట్టివేత

కొడంగల్,మార్చి 26ప్రభాతవార్త

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న కలప లారీని పట్టుకోవడం జరిగిందని ఎస్సై భరత్‌రెడ్డి తెలిపారు.ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే..కెఏ28ఏఏ8680 నెంబర్ గల లారీ నిబంధనలకు విరుద్దంగా వాల్టా చట్టాన్ని అతిక్రమిస్తు కర్నాటక రాష్ట్రం నుంచి హైద్రాబాద్‌కు అక్రమంగా కలపను తరలిస్తుండగా మంగళవారం కొడంగల్‌లో పట్టుకోవడం జరిగిందని ఎస్సై తెలిపారు.అక్రమంగా కలపను తరలిస్తున్న లారీని పట్టుకొని కేసు నమోదు చేసి అటవీశాఖ అధికారులకు అప్పగించడం జరిగిందని ఎస్సై భరత్‌రెడ్డి తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న కలప లారీ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని అందిపుచ్చుకోవాలి: బల్జీత్ ఒబెరాయ్

తమ ప్యాకల్టీతో ప్రెన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్

దుండిగల్, మార్చి 26 (ప్రభాతవార్త): వియత్నాంలోని హనోయిలో నార్త్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ టీచింగ్ అండ్ లెర్నింగ్ కాన్ఫరెన్స్ పేరుతో జరిగిన ప్రతిష్టాత్మక గ్లోబల్ ఈవెంట్‌లో భౌరంపేటలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎ.్యకర్లీ పాల్గొన్నారు. పదిహేను దేశాల నుండి రెండు వందల మందికి పైగా విద్యావేత్తలు హాజరైన ఈసమావేశంలో ఓక్రిడ్జ్ ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్ ఎడ్యూకేషనల్ లీడర్‌షిప్, ఇన్నోవేషన్‌పై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునాత సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ని అందిపుచ్చు కోవాలన్నారు. బోధన, అభ్యాసం, స్కూల్ అడ్మినిస్ట్రేషన్లో ఏఐ సామర్థ్యాన్ని తెలిపడంతో పాటు టెక్నా లజీ అధ్యాపకులను ఎలా శక్తివంతం చేస్తుందో వివరించారు. ఇటువంటి సమావేశాలు నిర్వహించడం ద్వారా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో సవాళ్ళకు అనుగుణంగా అనువైన విద్యా ప్రమాణాలను నిర్మించే దిశగా ఒక ముందుడగు అని తెలిపారు. సమావేశంలో నార్త్ ఆంగ్లియా ఎడ్యూకేషన్ చీఫ్, ఎడ్యూకేషన్ ఆఫీసర్ డా.ఎలిస్ ఎకోఫ్(యుకే), కరికులం హెడ్ అనురాధ, ఏఐ యూనిట్ కో-ఆర్డినేటర్ శుభాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు దేశంలోనే ఆదర్శం : శ్రీగణేష్

కంటోన్మెంట్ 6వ వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ నేత శ్రీగణేష్

కంటోన్మెంట్, మార్చి 26 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసిన ఘనత సిఎం రేవంత్ రెడ్డికే దక్కిందని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన సీని యర్ కాంగ్రెస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్ 6వ వార్డులోని తాడ్‌బండ్ ఏరియాలో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్,కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రె స్ పార్టీని గెలిపించేందుకు హస్తం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం కింద ఉచిత కరెంట్, 500 గ్యాస్ ఎసిలిండర్ వంటి పథకాలు అమలు చేయడంతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు తుపాకి స్వరూప, బేగం ధనలక్ష్మి, సీతల్, అభిదా, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

మోడీ పథకాలు ఉపయోగకరంగా ఉన్నాయి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

శ్రీనగర్ కాలనీలో కిరణ్ అపార్టుమెంటులో జరిగిన సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, మార్చి 26, ప్రభాతవార్త : దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అర్హులైన ప్రతి పేదవాడు లబ్ధి పొందుతున్నాడని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధి లోని శ్రీనగర్ కాలనీ యూసుఫ్‌గూడ డివిజన్‌ల పరిధిలో వివిధ అపార్టుమెంటు వాసులను కలిశారు. స్థానిక బీజేపి నాయకులు కార్యకర్తలతో కలిసి వివిధ ప్రాంతాలలో పర్యటించారు.ఇందులో భాగంగా వెంకటగిరిలో దాదాపు 10అపార్టుమెంటులలో, కమలాపూర్ కాలనీలో శ్రీసాయిరామ్ మనోహర్ అపార్టుమెంట్లలో శ్రీనగర్ కాలనీలోని సాయికిరణ్ అపార్టుమెంటులో పర్యటించి అపార్టుమెంటులోని మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అదేవిధంగా అపార్టుమెంట్లలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో ముచ్చటించారు. ఇప్పటివరకు 10ఏళ్ళ పాటు దేశ ప్రదాని నరేంద్ర మోదీ ప్రధానిగా దేశాన్ని అన్ని రాష్ట్రాలను శాంతి యుత వాతావరణంలో ప్రజలు జీవనం సాగిస్తున్నారని రాబోయే రోజుల్లో కూడా మోదీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

సమావేశంలో పాల్గొన్న పాడుపు సంఘాల ప్రతినిధి గుంటి మంజుల రాణి. వాటర్ వర్క్స్ డిజిఎం ముమ్మద్ అబ్దుల్ వాకీం

చార్మినార్, మార్చి 26 ప్రభాతవార్త : ప్రతీ ఒక్కరూ తప్పకుండ తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని పొదుపు సంఘాల ప్రతినిధి గుంటి మంజుల రాణి అన్నారు. చందూలాల్ బారాదరి జల మండలి,మమత ఎడ్యుకేషనల్ సోసైటీల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మంగళవారం పాతబస్తీ దూద్‌బౌలిలోని మున్నూరు కాపు భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ నీటిని వృధా చేయకుండ పొదుపు చేసుకోవాలని తెలిపారు. చందూలాల్ బారాదరి జలమండలి డిజిఎం అబ్దుల్ హకీం మాట్లాడుతూ నీరు వృధా కాకుండ అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇంకుడు గంతలు పునరుద్దరణతో పాటు పలు అంశాలపై విపులంగా వివరించారు. కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సోసైటీ సిఇఒ కె.సుభాష్ చంద్ర,మేనేజర్ భాను ప్రకాష్‌రెడ్డి, ఉద్యోగులు ఇబ్రహీం, ఆసిఫ్ ఖాన్‌తో పాటు జల మండలి ఉద్యోగులు పాల్గొన్నారు.

'జీవిఆర్ ఆత్మీయ పురస్కారాలు' ప్రదానం

చిక్కడపల్లి, మార్చి 26 ప్రభాతవార్త: జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'జీవిఆర్ ఆత్మీయ పురస్కారాలు' ప్రదానం చేయబోతున్నట్లున్న నిర్వాహక సంస్థ అధినేత గుదిబండి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.వి.రాఘవారెడ్డి వివరించారు. ఏప్రిల్ 2న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగే ఈ పురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత ఐఏఎస్ అధికారి, ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై అందిస్తారని, జీవిఆర్ సాహితికిరణం సౌజన్యం నిర్వహించిన 'పోస్టుకార్డు కథల పోటీ విజేతలకు నగదు పురస్కారాలు, వివి.రాఘవరెడ్డి ఆనందనిలయానికి రూ.50వేలు నగదు విరాళం అందిస్తారన్నారు. డాక్టర్ చిల్లా రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో పూర్వ దక్షిణమధ్యరైల్వే జీఎం సి.రామకృష్ణ, యువకళావాహిని అధినేత లంక లక్ష్మినారాయణ, సౌత్‌జోన్ ఆఫ్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ చైర్మన్ డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, శ్రీవేదం ధార్మిక సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండపాక కృష్ణమాచార్య, గిడుగుకాంతికృష్ణ, కె.విజయలక్ష్మి, వి.శైలజ, డాక్టర్ ఐశ్వర్య పాతపాటి తదితరులు పాల్గొంటారాన్నరు. సాంస్కృతిరంగంలో వివి.రాఘవరెడ్డికి, కళారంగంలో డి.తిరుమలేశ్వరరావు, సంగీతరంగంలో రామరాజు లక్ష్మీశ్రీనివాస్, టీవీనటి సిహెచ్.రాగిణి, నృత్యంలో నిర్మలా విశ్వేశ్వరరావు, జి.అపర్ణ ప్రసాద్, టీవీ, సినీ గీతరచయిత మౌనశ్రీమల్లిక్‌లకు జివిఆర్ ఆత్మీయ పురస్కారాలు అందించబోతున్నట్లు వివరించారు. డాక్టర్ కె.నిర్మలా విశ్వేశ్వరరావు బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంటుందన్నారు.

రంగారెడ్డి జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడిగా వరుసగా రెండోమారు నియమితులైన దుద్దాల లక్ష్మీనారాయణను అభినందిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి

కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటున్న ముప్పిడిగోపాల్

కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాది ఉప కులానికి టికెట్ కెటాయించాలి : ముప్పిడి గోపాల్

కంటోన్మెంట్, మార్చి 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ తనకు కెటాయించాలని కోరుతూ కాంగ్రెస్ నేత, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడిగోపాల్ మంగళవారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మకు వినతిపత్రం అందజేశారు. కంటోన్మెంట్‌లో అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులానికి చెందిన తాను కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేసిన తనకు ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ కెటాయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం అందరు కృషి చేయాలి

కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

రాగిడి లక్ష్మారెడ్డి సతీమణిని సన్మానిస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, మార్చి 26 ప్రభాతవార్త: మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం అందరు కష్టపడి పనిచేయాలని కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి సతీమణి రాగిడి రజిని, ఆయన కూతరు డా.మౌనిక నాచారం డివిజన్ కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ను నాచారంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాగాడి గెలుపు కోసం అందరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంజలి లక్ష్మారెడ్డి, మహిళా నాయకులు ప్రీతి రెడ్డి, బాలమణి, ఆదిలక్ష్మి, సువర్ణ, కామేశ్వరి, లక్ష్మి, సుజాత, జయమ్మ, భారతమ్మ, సుజాత తధితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

బాబు జగ్జీవన్ జయంతి వేడుకల ఆహ్వానం అందజేస్తున్న దృశ్యం

అత్తాపూర్ మార్చి 26, ప్రభాతవార్త : బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.మంగళవారం డాక్టర్ అమరేందర్,యూనివర్సిటీ హెడ్ అండ్ ప్రోఫెసర్ డా.గోవర్ధన్‌ని రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు కలిశారు.ఈ సంద ర్భంగా ఆరంఘర్ చౌరస్తాలో ఏప్రిల్ 5న నిర్వహించే బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు హాజరు కావాలని ఆహ్వానపత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు,కార్యవర్గం పచ్చ నర్సింగ్ రావు, పోయిల జీవన్ దాస్,పోతురాజు యాదయ్య, ఎడ్లకాకి సూర్యం, పంబాల రాజు, బచ్చల మహేష్, ఉన్నారు.

తెలంగాణ మాలయోధుల వ్యవస్థాపక అధ్యక్షుడు జంగా శ్రీనివాస్

సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి తెలంగాణ మాలయోధుల వ్యవస్థాపక అధ్యక్షుడు జంగా శ్రీనివాస్

హైదరాబాద్ మార్చి 26 ప్రభాతవార్త: తెలంగాణ మాలయోధుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగా శ్రీనివాస్ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమోలు రేవంత్‌రెడ్డిని కలిశారు. త్వరలో రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం తనవంతు కృషి చేస్తానని, తమ సంఘం తరపున రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ సభ్యుడు రంజిత్‌రెడ్డి తదితరులున్నారు.

మల్కాజగిరి ఎంపీ అభ్యర్థి విజయం కోసం కార్యకర్తలు పనిచేయాలి

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 26, ప్రభాతవార్త: మల్కాజగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండిరమేష్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 29న కూకట్‌పల్లి ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్స్‌లో జరగనున్న పార్టీ సమావేశం సందర్భంగా మంగళవారం బాలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో రమేష్ ఆధ్వర్యంలో పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం, ఏ.బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, పుష్పరెడ్డి, 9వ డివిజన్ అధ్యక్షులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రోగనిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్‌ల పాత్ర కీలకమైంది

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, పరిపాలన వైద్యవిద్య సంచాలకులు డాక్టర్ వాణి

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్రకార్యవర్గం రూపొందించిన 'కాలమాని' ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరినాథ్, మంచాల రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, పరిపాలన వైద్యవిద్య సంచాలకులు డాక్టర్ వాణి, అకాడమిక్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ శివరామకృష్ణ ఆవిష్కరించి ప్రసంగించారు. రోగనిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్‌ల పాత్ర కీలకమైందని, వారి సామర్థ్య నైపుణ్యాలను కొనియాడారు. ప్రజారోగయ సంచాలకులు డాక్టర్ రవీంద్రనాయక్ అసోసియేషన్ సభ్యులందరినీ అభినందిస్తూ ట్యాబ్‌టెక్నీషియన్‌ల తమ విస్తృతమైన సేవలను ప్రజారోగ్యం కోసం సమర్పించేలా ప్రస్తుతం వ్యవస్థను రూపొందించుకోవాలన్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరినాథ్, మంచాల రవీందర్ మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్‌లపై తీవ్రమైన పనిభారం ఉందని, అయినప్పటికీ చాలా సమర్థవంతంగా ల్యాబ్‌టెక్నీషియన్‌లు తుతమ సేవలను అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి రమేశ్, ఉపాధ్యక్షుడు పురుషోత్తమ్, ప్రవీణ్, బసప్ప, కార్యవర్గసభ్యులు భాస్కర్, కౌసర ఉన్సీసా, ముజీబ్, శ్రీనివాస్, నరసయ్య, రత్నమాల, కవిత, విజయభాస్కర్, శ్రీనాథ్, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

29నుంచి 31వరకు బిఎంఎస్ జాతీయ సమావేశాలు

ఆలిండియా జనరల్ సెక్రెటరీ రవీంద్రన్ హింటే

సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రన్ మింటే, శ్రీనివాస్ తదితరులు

హైదరాబాద్, మార్చి 26,(ప్రభాతవార్త: భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) జాతీయ కార్యవర్గ సమావేశాలు ఈనెల 29నుంచి 31వరకు రాష్ట్రీయ విద్యా కేంద్రం అన్నోజిగూడ ఘట్కేసర్‌లో జరగనున్నట్లు బిఎంఎస్ ఆలిండియా జనరల్ సెక్రటరీ రవీంద్రన్ హింటే తెలిపారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రఅధ్యక్షులు కలాల్ శ్రీనివాస్‌తో కలిస మాట్లాడారు. మూడురోజులపాటు జరిగే ఈసమావేశాలకు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి అసంఘటిత సంఘాలకు చెందిన 44 ఫెడరేషన్‌ల నుంచచి దాదాపు 150మంది ప్రతినిధఉలు పాల్గొంటున్నారన్నారు. దేశ వ్యాప్తంగా ఎక్కడ అన్యాయాలు, అత్యాచారం జరుగుతుందో అక్కడ బిఎంఎస్ పని చేస్తుందన్నారు. కనీసవేతనాల చట్టం అమలు చేయాలని జిల్లా కార్యాలయం నుంచి ప్రధాన మంత్రి కార్యాలయం వరకు వినతిపత్రాలు అందజేసామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆసంఘటిత కార్మికులకు ఈపిఎఫ్ పెన్షన్ 5వేల ఇవ్వాలని బిఎంఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ రామిరెడ్డి, ఉపాధ్యక్షులు జి.రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాలిస్తున్న రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, పిసిసి ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి

నార్సింగి, మార్చి 26 ప్రభాతవార్త : వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామమని రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, పిసిసి ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం ఎంపి అభ్యర్థి రంజిత్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుష్పగు చ్ఛాలిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరునూరైనా చేవెళ్లను హస్తగతం చేసుకొని తీరుతామన్నారు.100.రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన పట్ల రాష్ట్ర ప్రజలంతా ఆనందంగా ఉన్నారని, 6.గ్యారెంటీలకు చాలా మంది ఆకర్షితులయ్యారన్నారు. ఇరత పార్టీలలోని నాయకులు, కార్యకర్తలు సైతం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేసేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. సమిష్టిగా పని చేసి రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకొస్తామని స్పష్టం చేశారు.

30 కిలోల గంజాయి పట్టివేత

అత్తాపూర్ మార్చి 26, ప్రభాతవార్త : రాజేంద్ర నగర్‌లో గంజాయి స్మగ్లింగ్ ముఠా గుట్టును రట్టు చేసింది.రూ.11 లక్షల విలువ చేసే 30 కేజీల గంజాయి సీజ్ చేసింది.పోలీసులు వివరాల ప్రకారం.. గంజాయిని బ్రౌన్ కలర్ ప్యాకెట్స్‌లో ప్యాకింగ్ చేసి ఆటోలో దాచి స్మగ్లింగ్ చేస్తున్నట్లు గుర్తించి గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేయగా.. మరొకరు పరారీ ఉన్నట్లు తెలిపారు. పాతబస్తీకి చెందిన మహ్మద్ ఆయాన్,మహ్మద్ మొయినుద్దీన్, దీపక్ పటేల్‌లు భద్రాచలంలో కొనుగోలు చేసి సుమారు 30 కేజీల గంజాయిని ఆటో ట్రాలీలో హైదరాబాద్‌కు స్మగ్లింగ్ చేస్తున్నట్లు తెలిపారు. దీపక్ పాటిల్ స్నేహితుడు మొయినుద్దీన్ కలిసి పోలీసులకు చిక్కకుండా బైక్‌పై పెట్రోలింగ్ చేశారు. దీంతో విశ్వసనీయ సమాచారం మేరకు రాజేంద్రనగర్ ఎస్ఓటి బృందం అక్కడ మాటూ వేసి పట్టుకున్నారు. చిన్న చిన్న ప్యాకెట్స్‌లో గంజా యి ప్యాకింగ్ చేసి హైదరాబాద్‌లో విద్యార్థులకు విక్రస్తున్నట్లు తెలిసింది. నిందితుల నుంచి 30 కేజీల గంజాయి, ఆటో, బైక్‌తో పాటు 2 మొబైల్ సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

వచ్చే ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలి సిపిఐ డిమాండ్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నేత కాంపల్లి శ్రీనివాస్ తదితరులు

అడ్డగుట్ట, మార్చి 26 ప్రభాతవార్త: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దేశానికి ప్రమాదకరమని, ఆ పార్టీలను చిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని సికింద్రాబాద్ సిపిఐ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10 యేండ్లలో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు అధికారంలో ఉన్నప్పటికి ప్రజలకు ఒరుగపెట్టింది ఏమిలేదని ఆరోపించారు. ఏప్రిల్‌లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీహరి, గౌరి నాగరాజు, గవ్వల మల్లేశ్, యాకూబ్, హుస్సేన్, రవికాంత్, దేవేందర్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల పేరుతో వీధివ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవు

కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కె.పి.వివేకానంద

వీధివ్యాపారులకు గుర్తింపు కార్డులు అందజేస్తాం: గాజులరామారం ఉపకమిషనర్ మల్లారెడ్డి

కుత్బుల్లాపూర్, మార్చి 26 ప్రభాతవార్త: ఆక్రమణల పేరుతో పొట్టకూటికోసం రోడ్లపై వ్యాపారాలు చేసుకునే వారిని ఇబ్బందులకు గురిచేస్తే కఠినచర్యలు తప్పవని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ హెచ్చరించారు. షాపూర్‌నగర్‌లోని కూరగాయల మార్కెట్‌పద్ద వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై మున్సిపల్ అధికారులు విచక్షణారహితంగా తొలగించడంపై ఆయన కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, పుప్పాల బాస్కర్‌తో కలిసి మంగళవారం గాజులరామారం సర్కిల్ ఉపకమిషనర్ మల్లారెడ్డిని కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వీధివ్యాపారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూరగాయల మార్కెట్లో జరిగిన సంఘటనపై తక్షణం చర్యలు చేపట్టి కూల్చివేతలకు పాల్పడిన అధికారులు, సిబ్బందిపై చర్యలు చేపట్టకపోతే ఆందోళన ఉదృతంకాక తప్పదని హెచ్చరించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ రావుల శేషగిరిరావు,షాపూర్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు పుప్పాల బాస్కర్,వీధిదీపాల సంఘ రాష్ట్ర అధ్యక్షులు రంగ శాలివాన్, కార్మిక సంఘ అధ్యక్షులు నందు గుప్తా లతోపాటు మార్కెట్ కమిటీ ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొని ఆందోళన నిర్వహించారు.

రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు పవిత్రమైంది

బంజారనగర్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న గ్రేటర్ మాజీ ఉపమేయర్ బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్

యూసుఫ్‌గూడ, మార్చి 26, ప్రభాతవార్త : రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో నిష్ట నియమాలతో ఉపవాస దీక్షలు ఉండటం జరుగుతుందని గ్రేటర్ హైదరాబాద్ మాజీ ఉపమేయర్, బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్ అన్నారు. బోరబండ డివిజన్ బంజార నగర్‌లో కదీర్, మొసిన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో బాబా ఫసియుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బోరబండ డివిజన్ కాంగ్రెస్ నాయకులు అశోక్, నర్సింహ, మహేష్ కాసుల, ఇమ్రాన్, ఖయ్యూం పాల్గొన్నారు.

బోరబండ సైట్ 3లో వాహనాలను తనిఖీ చేస్తున్న డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ భూపాల్ గౌడ్

యూసుఫ్‌గూడ, మార్చి 26, ప్రభాతవార్త : బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రధాన కూడలి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు.బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో సైట్ 3లో పోలీస్ డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు.నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సరియైన పత్రాలు లేని వాహనాలను నడిపే వారిని అదుపులోకి తీసుకున్నారు.

గాంధీనగర్ డివిజన్‌లో సీవరేజ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

కార్పొరేటర్ పావనీ వినయకుమార్

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, మార్చి 26 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో సీవరేజ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. మంగళవారం డివిజన్‌లోని వివి.గిరినగర్ బస్తీలో సీవరేజ్ సమస్యలపై స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు ఈ ప్రాంతంలో పర్యటించి పరిశీలించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని బోర్డుమేనేజర్ కృష్ణమోహన్‌కు సూచించారు. సీవరేజ్ సిబ్బంది పనులు ప్రారంభించి, స్తంభించిన పైప్

సుద్ద పరిశ్రమలో మైన్స్ అధికారుల తనిఖీలు

-పలుమార్లు ఒకే కంపెనీలో తనిఖీలు చేయడం గమనార్హం !

పెద్దేముల్,మార్చి 26, ప్రభాతవార్త:

పెద్దేముల్ మండల పరిధిలోని మారెపల్లి శివారులో గల ఓ ఫ్యాక్టరీలో మంగళవారం మైన్స్ ఏడి సత్యనారాయణ నేతృత్వంలో తనిఖీలు నిర్వహించారు. ఫ్యాక్టరీలో గల పుల్లర్స్, ఎర్త్ లంప్స్ కొలతలు, రాయల్టీలు పలు రకాల బిల్లులను తనిఖీచేశారు. ప్యాక్టరీ నిర్వహణ, సుద్ద తదితర అంశాలకు సంబందించిన దృవపత్రాలను పరిశీలించిన అనంతరం మైన్స్ ఏడి సత్యనారాయణ మాట్లాడుతూ సాధారణ తనిఖీలలో బాగంగా ఓ సుద్ద పరిశ్రమను తనిఖీ చేసినట్లు తెలిపారు. ప్యాక్టరీలో రాయల్టీలను, సుద్ద నిక్షేపాల నిల్వలను కొలిచామని చెప్పారు. ప్యాక్టరీలో రాయల్టీలతో పాటు సుద్ద నిక్షేపాల నిల్వలు అన్ని అంశాలను గత నెలలో సైతం ఏడి కార్యాలయానికి అందజేసినట్లు ప్యాక్టరియజమాని తెలిపినట్లు చెప్పారు. తాజాగా లెటర్‌ప్యాడ్‌పై మరో మారు తమకు అన్ని దృవపత్రాలను అందజేయాలని మైన్స్ అధికారులు సూచించారు.ఇది ఇలా ఉంటే మారెపల్లి శివారులో పలు ప్యాక్టరీలు ఉన్నప్పటికి మూడు సార్లు కూడా ఒకే ప్యాక్టరీలో మైన్స్ అధికారులు తనిఖీలు చేయడం గమనార్హం. అయితే లోటు పాట్లు లేకపోవడం లీగల్‌గా అన్ని రకాల దృవపత్రాలు ఉన్నప్పటికి కూడా మైన్స్ అధికారులు మాత్రము ఒకే ప్యాక్టరీలోతనిఖీలు చేసినట్లు సమాచారం. ముఖ్యంగా ప్యాక్టరీకి సంబందించిన దృవపత్రాలు తదితర అంశాలను మైన్స్ అధికారులకు పూర్తి వివరాలను వివరించేందుకు కంపెనీకి నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిసింది.

బిజెపి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయండి : కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి.

దోమ.మార్చి 26 ప్రభాతవార్త :

లక్షల ఓట్ల మెజారిటీతో చేవెళ్ల పార్లమెంట్‌ను గెలిపించాలని చెవేళ్ళ బీజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.మంగళవారం నాడు పరిగి నియోజకవర్గ పరిధిలోని దోమ మండలం మోత్కుర్ గ్రామంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ దోమ మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో నేను 5 సార్లు తిరిగానని,ఇప్పుడు ఉన్న ఎంపి కనీసం ఒక్క సారైనా వచ్చా డా అని ప్రశ్నించారు.ఓట్లు టిఆర్ఎస్ పార్టీ కొపం మీద కాంగ్రెస్‌కు వేసినారు తప్ప ప్రేమతో కాదు అని,ఇప్పుడు బిజెపి పార్టీకి మంచి అనుకూల వాతావరణం ఉందని అన్నారు.కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడైతే టిఆర్ఎస్‌పార్టీ నుండి తీసుకొని రంజిత్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించిన ప్పుడే బిజెపి గెలుపు ఖాయం అయిందని తెలిపారు.కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాషాయం జెండా ఎగు రవేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి,చెవేళ్ల మాజి ఎమ్మేల్యే కె.ఎస్ రత్నం,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్‌రావు,కిసాన్ మోర్చా రాష్ట్ర కర్యవర్గ సభ్యులు మారుతి కిరణ్‌గౌడ్,మండల అధ్యక్షులు అనంతయ్య,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి,ఆసెంబ్లీ ప్రభారి పోరేడ్డి నరసింహారెడ్డి,జిల్లా ప్రధా న కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి,అయినాపురం యాదయ్య,జిల్లా ఉపాధ్య క్షులువివెక్‌రెడ్డి,యువనాయకులు మిట్టపరమేశ్వర్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి నర్సింహ,కె.పి.రాజు,బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

బార్ అసోసియోషన్ అధ్యక్షుడిగా వెంకటయ్య

నూతనంగా ఎన్నికైన బార్ అసోసియోషన్ కార్యవర్గం

కొడంగల్,మార్చి26 ప్రభాతవార్త

కొడంగల్ మున్సిఫ్ కోర్టు బార్ అసోసియోషన్ నూతన అధ్యక్షులుగా న్యాయవాది బి.వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలోని బార్ అసోసియోషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది పి.వెంకట్‌రెడ్డి సమక్షంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా టేకుల్‌కోడ్‌కు చెందిన న్యాయవాది బి.వెంకటయ్య,ఉపాధ్యక్షులుగా న్యాయవాది కె. సంతోష్‌కుమార్,ప్రధాన కార్యదర్శిగా న్యాయవాది బి.భాగ్యలత, సంయుక్త కార్యదర్శిగా న్యాయవాది ఎం.క్రిష్ణంరాజు,కోషాధికారిగా న్యాయవాది కె.రమేష్,లైబ్రేరియన్‌గా న్యాయవాది బి.క్రిష్ణ,సాంస్కృతిక కార్యదర్శిగా న్యాయవాది కె.రాములులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు బస్వరాజ్. కరుణాకర్‌రెడ్డి, ఏవీ. ఆనంద్,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు న్యాయం చేయండి

-సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవించిన చందన్‌వెల్లి భూనిర్వాసితులు

సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న భూనిర్వాసితులు

షాబాద్, మార్చి 26, ప్రభాతవార్త :

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో షాబాద్ మండల పరిధిలోని చంద న్‌వెల్లి సర్వే నెం. 190లో జరిగిన అవకతవకల పట్ల రైతులకు న్యా యం చేయాలని మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి నగరంలోని ఆయన నివాసంలో చేవెళ్ల స్వామి ఆధ్వర్యంలో కలిసి చందన్‌వెల్లి భూనిర్వా సితులు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాకు న్యాయం చేయాలని గత ప్రభుత్వంలో ఎన్నో సార్లు ధర్నాలు చేశామని, అయినా మాకు న్యాయం జరగలేదన్నారు. నష్టపోయిన రైతులను గుర్తించి వెంటనే నష్టపరిహారం అందించాలన్నారు. భూసేకరణ జరిగినప్పుడు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం,స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. భూనిర్వాసి తులకు ప్లాట్లు ఇస్తామని అవికూడ ఇవ్వలేదని వాపోయారు. ఇప్పటికైన మాకు న్యాయం చేయాలని భూబాధితులు కోరారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి విచారణ చేసి రైతులకు న్యాయం హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితులు తదితరులు ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

-రైతు అభివృద్ధే దేశాభివృద్ధి : కులకర్ణి

-ఘట్‌కేసర్‌లో బీకేఎస్ రాష్ట్రకార్యవర్గ సమావేశాలు

రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న అఖిల భారతీయ సంఘటన మంత్రి దినేష్ కులకర్ణి

సమావేశానికి హాజరైన బీకేఎస్ జిల్లాల ప్రతినిధులు

ఘట్‌కేసర్, మార్చి 26, ప్రభాతవార్త:

పార్టీలకతీతంగా రైతులను సంఘటితం చేసి గ్రామస్థాయి నుంచి సమస్యలు పరిష్కరించేందుకు బీకేఎస్ కృషి చేస్తుందని భారతీయ కిసాన్ సంఘ్ అఖిలభారత సంఘటన కార్యదర్శి దినేష్ కులకర్ణి పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్ పంక్షన్‌హాలులో మంగళవారం భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు జోగినపల్లి రంగారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో దినేష్ కులకర్ణి పాల్గొని మాట్లాడుతూ జిల్లాల బాధ్యులు, ప్రతినిధులకు మార్గనిర్దేశం చేశారు. గ్రామస్థాయి నుంచి రైతుల సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవడానికి 'హర్ కిసాన్ హమారా నేతహై' నినాదంతో సమైక్యంగా ఉండి 140 కోట్ల మంది భారతీయులకు సరపడే ఆహారపదార్థాలను పండిస్తున్న రైతులకు లాభసాటి ధర కావాలని కోరారు. రైతులందరూ ఒకే కుటుంబసభ్యులని, కుటుంబ భావన సమాజం చింతన కల్గి ఉండాలని రైతు అభివృద్ధి దేశం అభివృద్ధి అన్ని ప్రభుత్వాలు రైతులను ప్రోత్సహించాలని హితవు పలికారు. గత ఫిబ్రవరిలో రాజస్థాన్‌లో కిసాన్‌సంఘ్ చేసిన రెండు తీర్మాణాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 'శ్రీఅన్న' (మిల్లెట్స్) మార్కెటింగ్ కోసం శాశ్వత ఏర్పాటు చేయాలని, రైతుల ఆందోళన పేరుతో రాజకీయ దుమారం రేపుతున్న ఎన్నికల విన్యాసాలను ఆపాలని తెలిపారు. కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సర్కారు రైతులకు ఇచ్చిన రెండు లక్షల ఋణమాఫీని వెంటనే అమలు చేయాలని, మార్చి నాటికి రైతుల ఖాతాలో డబ్బులు జమ కాక పోవడంతో బ్యాంకర్లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. వచ్చే ఖరీఫ్ నుంచి రైతులకు పంటల బీమా ప్రభుత్వమే చెల్లించి అందులో రైతు నుంచి ఒక్క రుపాయి తీసుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని మార్కెట్‌లలో తక్‌పట్టీలు రైతులకు ఇవ్వడం లేదని, అర్థి, ముట్టి, చాట పేరుతో రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని గతంలో తరగు పేరుతో క్వింటాలుకు 8 నుంచి 10 కిలోల వరకు తరుగు తీయడం జరిగిందన్నారు. రైతులకు అన్యాయం జరుగకుండా చూడాలని ప్రభుత్వం ప్రకటించినట్లు 500 రుపాయల బోనస్ కలిపి రైతులకు చెల్లించాలని బికేఎస్ విజ్ఞప్తి చేస్తుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అమ్ముకోకుండా పనిచేసే నాయకున్ని ఎంపిగా ఎన్నుకునేందుకు బికేఎస్ సభ్యులు కృషి చేయాలని అఖిల భారత క్షేత సంఘటన కార్యదర్శి దోనూర్ రాము పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల బాధ్యులు హాజరై మాట్లాడుతూ తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈసమావేశంలో అఖిలభారత కార్యదర్శి కె.సాయిరెడ్డి, జాతీయ కార్యవర్గసభ్యులు ముదిగంటి శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.రాజిరెడ్డి, సభ్యత్వ నమోదు ప్రముఖ్ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, ఉపాధ్యక్షురాలు లావణ్యరెడ్డి, ప్రచార ప్రముఖు లెగల శ్రీనివాసులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, ఘట్‌కేసర్ నాయకులు కొంతం అంజిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఆయా జిల్లాల కిసాన్ సంఘ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చెంగిచెర్ల ఘటనను ఖండించిన బిజెపి, గిరిజన మోర్చ నాయకులు

.చెంగిచెర్లను సందర్శించి సంఘటనను ఖండించిన జిల్లా బిజెపి గిరిజన మోర్చ అధ్యక్షులు కె.సుదాకర్‌నాయక్,పాల్గొన్న జాతీయ,రాష్ట్ర, జిల్లా నాయకులు

శామీర్‌పేట, మార్చి 26, ప్రభాతవార్త

చెంగిచెర్ల ఘటనను బిజెపి గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు కె.సుదాకర్‌నాయక్ తీవ్రంగ ఖండించారు. మూడుచింతలపల్లి మండలం నుంచి వెళ్లి మేడ్చల్ జిల్లా పరిధిలోని చెంగిచెర్లలో హిందువులపై మహిళలపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగ ఖండించారు. ఎస్సీ,ఎస్టీ మహిళలు అని కూడ చూడకుండ హిందువులు మనో భావాలు దెబ్బతినేలా కొందరు దాడులు చేయటం దారుణమని దీన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు కె.సుదాకర్‌నాయక్ పేర్కొన్నారు. చెంగిచెర్లను సందర్శించి జరిగిన నిరసన ధర్నాలో పాల్గొని బిజెపి నాయకులు పలువురు బాధితులను పరామర్శించారు. బాధితులను పరామర్శించిన వారిలో జాతీయ ఎస్టీ బోర్డుమెంబర్ హుస్సేన్‌నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చ అధ్యక్షులు కల్యాణ్‌నాయక్, మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, జిల్లా గిరిజన మోర్చ అధ్యక్షులు కె.సుదాకర్ నాయక్, జిల్లా ఇన్‌చార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌నాయక్, బిజెపి నాయకులు ఏర్పుల మహేశ్, మహిళా మోర్చ నాయకురాలు, నిరసన ధర్నాలో పాల్గొనటం జరిగిందన్నారు. దీనిలో వారితో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు,ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, మేడ్చల్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

..బాధితులకు నిత్యావసర సరుకుల వంపిణీ

చెంగిచెర్ల బాధిత కుటుంబాలకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సూచనల మేరకు, మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ సూచనల మేరకు చెంగిచెర్ల బాధితులకు నిత్యావసర సరుకులను వైఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు,ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఎస్సీ,ఎస్టీ మహిళలు అని కూడ చూడకుండ దాడులు చేయటాన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సాగునీటి, రైతాంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

-గోదాముల నిర్మాణానికి ప్రభుత్వభూమి కేటాయిస్తాం : జడ్పీచైర్మన్

-పంట, బంగారు ఋణాలపై వడ్డీరేటు తగ్గించాలి రైతుల డిమాండ్

-సోసైటీ నిధులు దుర్వినియోగమైతే రాజీనామా చేస్తా : రాంరెడ్డి

-దుబారా ఖర్చులు తగ్గించి రైతులకు భీమా కల్పించాలి : ఎంపిపి

ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

సోసైటీ మహాజనసభలో పాల్గొన్న రైతులు, నాయకులు

ఘట్‌కేసర్, మార్చి 26, ప్రభాతవార్త:

మూసీనది నీటిని శుద్ది చేసి, సుందరీకరణ, సాగునీటికాలువలను అభివృద్ది చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించిందని మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని నారాయణగార్డెన్స్‌లో మంగళవారం రైతు సేవా సహకార సంఘం అర్ధసంవత్సర మహాజనసభ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా రైతులు పలు సమస్యలను సభలో తెలియజేసి ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ బ్యాంకులు, ప్రైవేటు ఋణ సంస్థల కంటే సహకార సంఘంలో బంగారు ఋణాలపై అధిక వడ్డీ రేటు వసూలు చేస్తున్నారని తగ్గించాలని డిమాండ్ చేశారు. రైతు చనిపోతే కుటుంబానికి రూ.10 వేలు ఇస్తామని చెప్పిన అధికారులు ఋణం వాయిదా చెల్లించలేదని ఆర్థిక సాయం నిలిపివేస్తున్నారని, పాలకవర్గం, సిబ్బంది దుబారా ఖర్చులు అధికంగా చేసి లక్షల రుపాయల రైతుల డబ్బులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఈవిషయమై రైతులు పలుసార్లు మాట్లాడుతూ సభలో నిరసన వ్యక్తం చేయడంతో గందరగోళం ఏర్పడగా ఎండి ఎం.కరుణాకర్ రైతుల ప్రశ్నలకు సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు. సొసైటీ లాభాలే కాదు సంక్షేమం కోసం రైతుల నుంచి వసూలు చేస్తున్న ఋణాల వడ్డీ రేటు తగ్గించాలని, కేంద్ర ప్రభుత్వం పథకంతో రూ.400లతో భీమా చేయాలని, సొసైటీలో అనవసర ఖర్చులు చూపిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారనే అంశాలపై ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేయగా చైర్మన్ రాంరెడ్డి ఆయనతో వాగ్వివాదానికి దిగారు. సొసైటీలో డబ్బులు దుర్వినియోగం జరిగితే తాను రాజీనామా చేయడానికి సిద్దంగా ఉన్నానని చైర్మన్ రాంరెడ్డి స్పష్టం చేశారు. జడ్పీచైర్మన్ శరత చం ద్రారెడ్డి మాట్లాడుతూ రైతులు సభలో ప్రతిసారి గొడవ చేసి ఇబ్బందులు పడకుండా తమ సందేహాలను సొసైటీతోల తెలియజేసి నివృత్తి చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. సొసైటీలో ప్రైవేటు కంపెనీల భీమా సౌకర్యం చేయడానికి వెసులుబాటు ఉందదని, ప్రభుత్వభూమిని కేటాయించి నాబార్డు ద్వారా గోదాముల నిర్మాణాలకు ఋణాలు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఘట్‌కేసర్ సొసైటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన సంఘంగా అభివృద్ది చేసేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. యుబి ఐ ఏజీఎం రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ సొసైటీలో అందిస్తున్న పంట, బంగారు ఋణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 1976లో ఘట్‌కేసర్ సొసైటీ స్థాపించగా 450 మందితో ఉన్న సంఘం ప్రస్తుతం 6,900 సభ్యత్వాలను పెంచుకుందన్నారు. సొసైటీలో 40 శాతం మంది మాత్రమే ఋణాలు తీసుకున్నారని ఇంకా మిగిలిన వారు కూడా ఋణ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని సొసైటీని లాభాల భాటలో ముందుకు తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. సహకారశాఖ సంయుక్త రిజిస్ట్రార్ సురేఖరాణి మాట్లాడుతూ సహకార చట్టం ప్రకారం పాలకవర్గం, ఉద్యోగులు నడచుకోవాలన్నారు. డైరక్టర్లు, సభ్యులు, సిబ్బందికి సంబంధించిన ఎన్నిక, ఆడిట్, సభ్యత్వం, అనర్హత, నిధుల వినియోగం, మొండిబకాయిలపై చర్యలపై అవగాహన కల్పించారు. సొసైటీలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎపిజి పంపిణీ డీలర్‌షిప్, సామాజిక సేవా కేంద్రం, జనౌషధి పథకం మండల దుకాణం ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అంతకుముందు సభ ప్రారంభం కాగానే మేనేజర్ జయప్రకాష్ ఆదాయ, వ్యయాలు, ఆస్తి, అప్పులు, అంచనా వ్యయాలు, ఆదాయాలను చదివి వినిపించారు. ఈసభలో సొసైటీ వైఎస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి, డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, జిల్లాల పోచిరెడ్డి, బీరెడ్డి ప్రవంతి, వడిత్య మహేందర్, చందుపట్ల ధర్మారెడ్డి, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, గ్యార వెంకటేశ్, జడిగె రమేశ్, గోపు బాల్‌రాజ్‌యాదవ్, వొంగూరి లక్ష్మమ్మ, ఇటికాల రామకృష్ణరెడ్డి, యుబిఐ మేనేజర్ వివేక్, మేనేజర్ రత్న జయప్రకాష్, సొసైటీ మాజీ చైర్మన్ మలిపెద్ది హనుమంత్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, గట్టగళ్ల రవి, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ సర్పంచులు చిలుగూరి సాయిలు, భైనగారి సత్తయ్య, రెడ్డి సంఘం అధ్యక్షులు కట్టా జనార్దన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు క్రరె రాజేశ్, మాజీ వార్డుసభ్యులు ఎర్రోళ్ల మురళీ, కొంతం లక్ష్మారెడ్డి, కొరుబోతు నాగరాజు, వెంకటేశ్వరరావు, గడీల సంజీవరెడ్డి, సొసైటీ మాజీ డైరక్టర్ మహంకాళీ, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కంట్లం శంకరప్ప, యూబిఐ, సొసైటీ సిబ్బంది. సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

చేవెళ్ల ఎంపి స్థానాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలి

మొయినాబాద్, మార్చి 26 ప్రభాతవార్త:

త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు జరిగిన పార్లమెంటు స్థాయి నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించబోతున్నామని తెలిపారు. ఎక్కువ లోక్‌సభ నియోజకవర్గాల్లో విజయం సాధించి సోనియా గాంధీకి బహుమతిగా ఇద్దామని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పని చేసి చేవెళ్ల లోక్‌సభ స్థానంలో విజయం సాధించి రాష్ట్రంలో గతంలో కొనసాగిన అవినీతి, కుటుంబ పాలనకు ముగింపు ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులతో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. పరిగి శాసనసభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి రంజిత్‌రెడ్డి, నాయకులు ఉదయ్ మోహన్‌రెడ్డి, సుభాష్ యాదవ్, కొమ్మిడి వెంకట్‌రెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పార్లమెంటు స్థాయి నియోజకవర్గం కార్యకర్తల సమావేశం సందర్భంగా నాయకులతో మాట్లాడుతున్న టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నూతన ఆలయంలో హుండీలో నగదు చోరీ

మొయినాబాద్, మార్చి 26

ప్రభాతవార్త:

మొయినాబాద్ మండలం చిన్న షాపూర్ గ్రామంలో వారం రోజుల కిందటే వైభవోపేతంగా ప్రారంభించు కున్న భవానిమాత ఆలయంలో సోమవారం రాత్రి దొంగతనం జరిగింది. గుర్తు తెలియని దొంగలు ఆలయంలోని హుండీని పగుల గొట్టి సుమారుగా రూ.5 వేల నగదును ఎత్తుకెళ్లారు. ఈ మేరకు మంగళవారం నాడు చిన్నషాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటేష్ (43) ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభాగ్యులకు ఆపన్న హస్తం సామాజిక బాధ్యత

-మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

కొడంగల్,మార్చి26 ప్రభాతవార్త

అపదలో ఉన్న అభాగ్యులకు అపన్న హస్తం అందించడాన్ని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక కేఎస్‌వీ.ఫంక్షన్‌హాలో హైద్రాబాద్ కాంటినెంటల్ ఆసుపత్రి,కొడంగల్ లయన్స్‌క్లబ్ వారి సంయుక్త అద్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది.ఉచిత సామాగ్రి పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి మాట్లాడుతు అందరికి అందుబాటులో ఆరోగ్యమే ధ్యేయంగా కాంటినెంటల్ ఆసుపత్రి వారు అపన్న హస్తం అందించడం హర్షించదగ్గ విషయమన్నారు.వీల్ చైర్స్,బీపీమిషన్‌లు, వాకర్స్,వాకింగ్ స్టిక్స్ తదితర వాటిని అభాగ్యులకు చేయూతనందించడం సంతోషించదగ్గగ విషయమన్నారు.అనంతరం కాంటినెంటర్ ఆసుపత్రి ప్రాజెక్టు టీం సభ్యులు రేవారెడ్డి,ఫౌండర్ సీఈఒ మోహన్ సుద్దబట్ల,సీఒఒ సామ్ ఫిలిప్స్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అభిజిత్ హరికుమార్‌లు మాట్లాడుతు అందరికి అందుబాటులో ఆరోగ్యమే లక్ష్యంగా ఆసుపత్రి చేపట్టిన ఉచిత వైద్య సామాగ్రి పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్ గుప్త, లయన్స్‌క్లబ్ సభ్యులు లోకూర్తి జయతీర్థవారీ,మురారి వశిష్ట,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయ కేంద్రాలపై దాడులు

పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ప్రదర్శిస్తున్న పట్టుబడ్డ మద్యం, నిందితుడు

ఆమనగల్లు, మార్చి26, ప్రభాతవార్త:

ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో అనుమతులు లేని మద్యం దుకాణాలపై పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు. పోలీసు దాడులను ముమ్మరం చేసి దాడుల్లో లభించిన మద్యంను సీజ్ చేసి స్వాధీనం చేసుకుంటున్నారు. మంగళవారం మండల పరిధిలోని చింతలపల్లి గ్రామ సమీపంలో మద్యం విక్రయిస్తున్న కిరాణకొట్టుపై ఆకస్మిక దాడులు నిర్వహించగా అనుమతులు లేకుండా విక్రయిస్తున్న మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బాల్‌రాంనాయక్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యం 11.5 లీటర్లుగా ఉందని,కొట్టు యజమాని ఎండి అస్రఫ్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.అనుమతులు లేకుండా మద్యం అమ్మితే చట్టరీత్య చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని ఎస్సై బాల్‌రాంనాయక్ హెచ్చరించారు.

మాజీ ఎంపి ధర్మబిక్షంకు నివాళులు

స్వర్గీయ మాజీ ఎంపి ధర్మబిక్షం నివాళులర్పిస్తున్న రాష్ట్ర గీతపనివారల సంఘం ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, తదితరులు

శామీర్‌పేట, మార్చి 26, ప్రభాతవార్త

అఖిల భారత గీత పనివారల కార్మిక సమాఖ్య నిర్మాత, స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఎంపి స్వర్గీయ బి.ధర్మబిక్షం 13వ వర్ధంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంగళవారం శామీర్‌పేటలో తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ఎంపి బి.ధర్మబిక్షం 13వ వర్ధంత

సిఎం సమావేశంలో మండల అధ్యక్షుడు అశోక్

చౌడపూర్ మార్చి26,ప్రభాతవార్త :

రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో పార్లమెంట్ పరిధిలోని ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చౌడపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్ కలిశారు.ఈ సందర్భం గా చేవెళ్ల ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ఎంపిటిసి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపిటిసి లక్ష్మమ్మ గ్రామస్తులు

యాచారం మార్చి26,ప్రభాతవార్త :

యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామంలో ఉన్న 19,68,127 అసైన్డ్‌మెంట్ సర్వే నెంబరు భూమిని ప్రభుత్వం తీసుకుంటుందని వివిధ పత్రికలలో వచ్చిన విషయాన్ని తెలుసుకున్న ఎంపిటిసి తాండ్ర లక్ష్మమ్మ మంగళవారం గ్రామస్థులతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎలాంటి పరిస్థితిలో భూములు ఇచ్చేది లేదని ముందు పొజిషన్‌లో ఉన్న వారికి పట్టా పాస్ బుక్‌లు ఇయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్,మొండి గౌరెల్లి మాజీ ఉప సర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి,బిజెపి మండల అధ్యక్షుడు రవీందర్,బిజెపి సీనియర్ నాయకులు కుంచరపు సందీప్ రెడ్డి, కుంచరపు రాజవర్ధన్ రెడ్డి,కట్టెల నర్సింహా,బూత్ అధ్యక్షుడు గుడాల వెంకటేష్,తదితరులు ఉన్నారు.

సకాలంలో రుణాలు బకాయిలు చెల్లించాలి

-చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి

యాచారం మార్చి26,ప్రభాతవార్త :

యాచారం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం మంగళవారం చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఈఓ నాగరాజు అధ్యక్ష తన నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... సొంత భవనం జి ప్లస్ వన్,సంఘంలో విలీనమైన మూడు సంఘాల సభ్యత్వంతో కలిగిన 100 మెట్రిటిక్ టన్నుల గోదాం కలిగి ఉన్నదని చెప్పారు.భవిష్యత్తులో సొంత భవనం నుంచి ఎరువులు విత్తనాలు క్రిమి సహకార మందులు కామర్స్ సర్వీసెస్ సెంటర్ గోదాం నుండి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కారింగు యాదయ్య,డైరెక్టర్లు పురుషోత్తం రెడ్డి,మక్కపల్లి స్వరూప శ్రీనివాస్,మద్దెల శశికళ,కంబాలపల్లి మల్లారెడ్డి,కొండాపురం కలమ్మ,ఆంబోజు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జంగయ్య

జిల్లెడు చౌదరిగూడ, మార్చి 26,(ప్రభాతవార్త):

గ్రామాల్లో గల ఉపాధి హామీ కూలీల సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వనంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కూలీలకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు. కూలీ విదానం అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న నిత్యవసర వస్తుల ధరలు ఆకాశానంటుతున్నాయయని ఆయన అన్నారు. పెరుతున్న ధరలకు అనుగునంగ కూలీలకు కొలతల తో సంబంధం లేకుండ రోజుకు రూ. 600లు చెల్లించాలని పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, కృష్ణ, రాజు, అనంతయ్య, యాదయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసి బస్సుల సంఖ్య పెంచి పాత రుట్‌లను పునరుద్ధరించాలి

-స్వచ్ఛంద సేవకర్త ప్రొద్దుటూరు రవీందర్ గుప్తా

యాచారం మార్చి26,ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బస్సుల సంఖ్య పెంచి పాత రూట్‌లో బస్సుల రవాణా పునరుద్ధరించాలని స్వచ్ఛంద సేవకర్త పొద్దుటూరు రవీంద్ర గుప్తా ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్‌ను కోరారు.మంగళవారం ఇబ్రహీంపట్నం ఆర్టిసి మేనేజర్‌కు వినతి పత్రం అందజేసిన అనంతరం మాట్లాడారు...38 సర్వీస్ తాటిపర్తి నుంచి ఇబ్రహీంపట్నం వరకు నడుపుతున్నారు.ఈ బస్సుని తాడిపర్తి -ఉమెన్స్ కాలేజ్,ఉమెన్స్ కాలేజ్-తాటిపర్తి మార్చగలరని,1 ముద్వేని జెబిఎస్ సర్వీస్ ముద్వేని సంతోష్ నగర్, సంతోష్ నగర్ ముద్వేని వరకు సెటిల్ బస్సు నడపగలరని కోరారు.సెలవు రోజులో యాధావిధిగా నడపాలని 49 సర్వీస్ ఎంజీబిఎస్ నానక్‌నగర్ వరకు ఉన్న బస్సు తాటిపర్తి నైట్ హల్ట్‌గా ప్రతి ట్రిప్ మార్చగలరని 1 గంటల నుండి ఇబ్రహీంపట్నం తాటిపర్తి ఎంజిబిఎస్,మరియు 5 గంటలకు ఎంజిబిఎస్ తాడిపర్తి వరకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఇబ్రహీంపట్నం నుండి దొడ్లపాడు పువ్వు బస్సు తక్కలపల్లి గ్రామానికి వచ్చే విధంగా చూడగలరని 6 : 30 సంతోష్ నగర్ నుండి మేడిపల్లి ,ఆమనగల్ సెటిల్ బస్ సౌకర్యం కల్పించాలని వయా ఇబ్రహీంప్నటం,యాచారం మల్కిజీగూడ ,నక్కర్త మేడిపల్లి పల్లె చెల్క తండా,సరికొండ,ముద్వేల్ గౌరారం,శెట్టిపల్లి, ఆకుతోట పల్లి,ఆమనగల్ ఈ రూట్‌లో ఆమనగల్ బస్సు సౌకర్యం లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.యాచారం నుంచి కందుకూరు పోవుటకు సరైన బస్సుల సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.యాచారం కందూకూ సెటిల్ బస్సు సౌకర్యం కల్పించగలరని మేము కోరిన రూట్లో బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కావున బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు..

చేవెళ్ల పార్లమెంట్ బిజెపిదే : కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న బిజేపి పార్టి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

కుల్కచర్ల మార్చి26, ప్రభాతవార్త :

చేవెల్ల పార్లమెంట్ స్థానం భారతీయ జనతాపార్టీదేనని బిజేపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం లోని విజయచంద్ర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కుల్కచర్ల చౌడాపూర్ మండలాల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 వరకు వికసిత భారత్ సాధ్యం కావాలంటే ప్రదానిగా మరోసారి మోదీని గెలిపించాలని ఆ దిశగా గ్రామ గ్రామాన కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.పార్టి నిర్మానం కిందిస్థాయి వరకు పటిష్టంగా ఉండాలని అందుకోసం నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సభ్యులు,మాజీలు పార్టి బలోపేతం కోసం ఇప్పటినుండే పని చేయాలని అన్నారు.త్వరలో నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో 3లక్షల పైచిలుకు ఒట్ల మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టి గెలవడం గాలివాటం అని బిఆర్ఎస్‌పై కోపంతోనే కాంగ్రెస్‌కు ఓటు వేశారే తప్ప అభిమానంతో కాదని అన్నారు.దేశం అంతా మోదీ ప్రదానిగా ఉండాలని కోరుకుంటున్నారని దేశ రక్షణను పటిష్ట పరిచి ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టి రామ మందిరాన్ని నిర్మించిన కారణజన్ముడు మోదీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి,మాజి ఎమ్మెల్యే కెఎస్ రత్నం,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లద్‌రావు,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ భూనేటి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి,అసెంబ్లీ ప్రభారి పోరెడ్డి నరసింహా రెడ్డి,జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు గోవింద్‌నాయక్,జిల్లా మహిళా మోర్చా ప్రదాన కార్యదర్శి సౌమ్యారెడ్డి,యువ నాయకులు మిట్ట పరమేశ్వర్‌రెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి,ఉపాద్యక్షుడు వివేకేరెడ్డి,జిల్లా కార్యవర్గ సబ్యుడు గాదె మహిపాల్ ముదిరాజ్,కుల్కచర్ల చౌడాపూర్ మండలాల అద్యక్షులు జెమిని సురేష్,బందయ్య, కుల్కచర్ల మాజి సర్పంచ్ జానకిరామ్,అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్,జిల్లా మాజి ప్రదాన కార్యదర్శి ఘనపురం వెంకటయ్యగౌడ్,నీరటి కర్ణయ్య,దళిత మోర్చా జిల్లా ప్రదాన కార్యదర్శి సంఘెం శ్రీనివాస్,ఒబిసి మోర్చా మండల అద్యక్షుడు గుడల వెంకటేష్ మరియు బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజీత్‌రెడ్డి గెలుపుకు పాటుపడాలి

సిఎం క్యాంపు కార్యాయలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ళ నియోజకవర్గ ఇంచార్జి బీంభరత్

-తక్కువ మెజార్టీతో ఓడిపోయాను..నా ఓటమికి వంద కారణాలు
-నియోజకవర్గంలోని నాయకులు ఐకమత్యంతో పనిచేయాలి
-చేవెళ్ళ నియోజకవర్గ ఇంచార్జి బీంభరత్ పిలుపు

చేవెళ్ళ, మార్చి 26, ప్రభాతవార్త

చేవెళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజీత్‌రెడ్డి గెలుపుకు పాటుపడాలని చేవెళ్ళ నియోజకవర్గ ఇంచార్జి బీంభరత్ పిలుపునిచ్చారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల్లో భాగంగా మంగళవారం సిఎం రెవంత్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య కార్యకర్తల సమావేశానికి సిఎం రెవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,ఎంపి రంజీత్‌రెడ్డి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తాండూరు ఏమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఏమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, జడ్‌పి చైర్మన్ అనితారెడ్డిలతో పాటు పలువురు పాల్గోన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ళ నియోజకవర్గ ఇంచార్జి బీంభరత్ మాట్లాడుతూ చేవెళ్లలో తక్కువ ఓట్లతో ఓడిపోవడం జరిగిందని, కర్ణుడి చావుకి ఎన్ని కారణాలున్నాయో..నా ఓటమికి వంద కారణాలన్నాయని, అలాంటి సంఘటలను పట్టించుకోకుండా పార్టీ అభ్యర్థి రంజీత్‌రెడ్డి విజయానికి కృషి చేయాలన్నారు. పార్టీలో సమస్యలను పక్కన పెట్టి పార్టీ అభ్యర్థి రంజీత్‌రెడ్డి విజయంకు 40 వేయిల మెజార్టీని అందిస్తామన్నారు.

మహేశ్వరంలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్

మాజీ ఎమ్మెల్యే,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

-అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం
-మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, మార్చి 26 ప్రభాతవార్త :

మహేశ్వరంలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్ పార్టీ ఎదుగుతుందని, అన్నివర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకర్గం ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీపీ సునితా ఆంధ్యా నాయక్ తన 50 మంది అనుచరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలిపే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి ఫలితం దక్కుతుందని వివరించారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలని ఆయన పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు దేప బాస్కర్‌రెడ్డి, ఏనుగు జంగారెడ్డి,కృష్ణానాయక్, మాజీ ఎంపీపీ రఘుమారెడ్డి, శివగంగ దేవాలయ చైర్మన్ అల్లే కుమార్, నాయకులు కూన యాదయ్య, వత్తుల రఘుపతి, మహేశ్వరం పట్టణ అధ్యక్షుడు బి.లాజర్, ఉప్పుగడ్డతండా మాజీ ఉపసర్పంచ్ రాజు నాయక్, నరసింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలి

-ఎరువుల పంపిణీలో సంఘ సభ్యులకు మొదటి ప్రాధాన్యత
-పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి

మాట్లాడుతున్న చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి

పెద్దేముల్, మార్చి 26, ప్రభాతవార్త:

రైతులు తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తేనే సంఘం అభివృద్ధి చెందుతుందని పీఏసిఎస్ చైర్మెన్‌పి.లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలం తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో మహజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం త్వరలో రూ. 2 కోట్ల దీర్ఘకాలిక రుణాలను అందిస్తామనిఅన్నారు. ఎకరాల ప్రకారం రైతులకు ఎరువులను పంపిణీ చేస్తామని,ఎరువుల పంపిణీలో సంఘ సభ్యులకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తామనిఅన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే ఎరువులు, మందులు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఒ రాజమౌళి,యంపిటిసి శంకర్, సొసైటి వైస్‌చైర్మెన్ అంజయ్య, డైరెక్టర్లు రహీం, శంకర్, శ్రీరామ్, సుక్కమ్మ,మాజీ చైర్మెన్ నారాయన్‌గౌడ్, రైతులు మట్ట శ్రీనివాస్, చంద్రశేఖర్, శేఖర్‌రెడ్డి, అంజయ్య,సొసైటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు సక్రమంగా వసూలు చేయాలి

-అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి : ఎంపిపి

ఎదులాబాద్‌లో సమస్యలపై సమీక్ష నిర్వహిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, మార్చి 26, ప్రభాతవార్త:

దోమలు, కుక్కల బెడద నివారణకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఆయన గ్రామప్రత్యేకాధికారి బి.నందకిషోర్‌తో కలిసి సమస్యలపై సమీక్ష జరిపారు. కుక్కల బెడదతో గ్రామంలో పిల్లలు భయభ్రాంతులకు గురువుతున్నారని, దోమల కాటు వల్ల అనారోగ్యం పాలవుతున్నారని ఈసమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు త్వరలో ఫిర్యాదు చేస్తామన్నారు. గ్రామంలో ఏలాంటి అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తున్నారని అక్రమ కట్టడాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఇంటి పన్నులు సక్రమంగా వసూలు చేయాలని సూచించారు. ఈసమావేశంలో సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, నాయకులు రాచకట్ల శ్రీశైలం, కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, రాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం, మార్చి 26, ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం లయన్స క్లబ్ ఆధ్వర్యంలో, ఇషా ఆసుపత్రి సౌజన్యంలో నేడు ఇబ్రహీంపట్నంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షకార్యదర్శులు లయన్ ఇందూరి శ్రీనివాస్, కె.వి రమేష్ రాజులు తెలిపారు. ఈ శిబిరంలో కార్యన్సర్, షుగర్, కంటి పరిక్షలు, దంత పరిక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ కె. హరీష్ రెడ్డి, విడిజి 1 వి.కృష్ణ ప్రసాద్, విడిజి2 ఇన్నారెడ్డి, ఆర్సి శ్యాంప్రసాద్‌లు హజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నాయకుల అభిప్రాయం మేరకే

చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌ను ఎంపిక చేస్తాం

-చేవెళ్ళ నియోజకవర్గ ఇంచార్జి బీంభరత్ వెల్లడి

చేవెళ్ళ, మార్చి 26, ప్రభాతవార్త

సీనియర్ నాయకుల అభిప్రాయం మెరకే చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్‌ను ఎంపిక చేస్తామని చేవెళ్ళ నియోజకవర్గ ఇంచార్జి బీంభరత్ వెల్లడించారు.చేవెళ్ల మండలంలోని ప్రతి ఒక్క నాయకులను సంప్రదినిత తరువాతనే నామినేటేడ్ పదవులకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. చేవెళ్ల మండంలో నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామన్నారు.చేవెళ్ల కాంగ్రేస్ పార్టీలో ఉన్న అసమ్మతిని తోలగిస్తామన్నారు.కాంగ్రేస్ పార్టీ నాయకులందరు ఒక కుంటుంబమని,కుటుంబంలో అలుగడం సర్వసాదారణమని, ప్రతి ఒక్కరికి న్యాయం చేయాల్సి బాద్యత నాపై ఉందన్నారు. పార్టీకి పని చేసిన కార్యకర్తలకు, నాయకులకు న్యాయం చేస్తామన్నారు.ఎవరు ఎ పదవికి అర్హులుగా ఉన్నారో వారికి అ పదవులను అప్పగింస్తామన్నారు. కాంగ్రేస్ పార్టీకి పనిచేసిన నాయకులకు తగిన ప్రాధాన్యతను కల్పిస్తామన్నారు.

స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు నీలవేణి

నీలవేణి దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం.

షాద్‌నగర్, మార్చి 26, (ప్రభాతవార్త) : ఫరూఖ్‌నగర్ మండలం రాయికల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్, తెలుగు ఉపాధ్యాయురాలుగా నీలవేణి మంగళవారం స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు నీలవేణి మేడం అందించిన సేవలను కొనియాడారు. పాఠశాలలో మేడం అందించిన సేవలు, వారితో ఉన్న అనుబంధాన్ని ఆత్మీయతను తలుచుకొని అందరు భావోద్వేగానికి లోనయ్యారు. వృత్తి ధర్మాన్ని నిబద్ధతతో, అంకితభావంతో అందరిలో స్ఫూర్తిని నింపిన ఉత్తమ ఉపాధ్యాయురాలు నీలవేణి మేడం అని వారు కొనియాడారు. ఆమె శేషజీవితం దైవచింతనతో, ఆధ్యాత్మిక సాధనతో ఆనందమయంగా కొనసాగాలని హృదయ పూర్వకంగా కోరుకుంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయమ్మ, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయురాలు నీలవేణికి వీడ్కోలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బిఎల్‌వి సెట్‌కు 30 వరకు గడువు పొడిగింపు

మొయినాబాద్, మార్చి 26 ప్రభాతవార్త:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 2024 25 విద్యా సంవత్సరానికి గాను 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తి చేసేందుకు నిర్వహించే బిఎల్‌వి సెట్‌కు దరఖాస్తు చేసుకునే వారికి గడువు ఈ నెల 30 వరకు పొడిగించినట్లు శంకర్‌పల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి.జయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు టిఎస్‌డబ్ల్యుఆర్ఐఈఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జయమ్మ ఆ ప్రకటనలో సూచించారు.

చెంగిచెర్ల బాధితులకు నిత్యావసరాలు అందజేత

చెంగిచెర్లలో బాధితులకు నిత్యావసరాలు అందజేస్తున్న డా.శిల్పారెడ్డి, ఏనుగు సుదర్శన్‌రెడ్డి

బోడుప్పల్ మార్చి 26 (ప్రభాతవార్త) :

బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని చెంగిచెర్ల మేకల మండి వద్ద మశీదు సమీపంలో జరిగిన సంఘటనలో బాధితులకు బిజెపి నాయకులు నిత్యావసర సరుకులు అందజేశారు. బిజెపి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి ఏనుగు సుదర్శన్‌రెడ్డికి చెందిన వైఎస్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు పది రోజులకు సరిపడా నిత్యావసర సరకులను రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డా. శిల్పారెడ్డి, ఏనుగు సుదర్శన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘటనకు బాధ్యులైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. హిందువులపై దాడులు జరిగితే హిందువులనే ఇబ్బందులు పెట్టడం సమంజసం కాదన్నారు. బాధితులనే భయభ్రాంతులకు గురిచేయడం అన్యాయమన్నారు. బాధితులకు బిజెపి అండగా ఉంటుందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ఆదేశాల మేరకు బాధిలకుల నిత్యావసరాలు అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా యువమోర్చా అధ్యక్షుడు బండారు పవన్‌రెడ్డి, బోడుప్పల్ యువమోర్చా అధ్యక్షుడు హరీష్‌యాదవ్, సత్యనారాయణ రెడ్డి, ట్రస్టు సభ్యులు మహేష్, కిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఐటీ నియామకాలు..కార్పొరేట్ దృక్పథంపై చర్చ

ఏయూలో ప్యానెల్ చర్చలో పాల్గొన్న ఐటీ నిపుణులు, అధ్యాపకులు, విద్యార్థులు

ఘట్‌కేసర్, మార్చి 26, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఐటీ నియామకాలు-కార్పొరేట్ దృక్పథం అనే అంశంపై ప్యానెల్ డిస్కషన్ నిర్వహించారు. ఏయూ సీఎస్ఇ విభాగం ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచుకోవడానికి కావాల్సిన నైపుణ్యతపై ఐటీ నిపుణులు అవగాహన కల్పించారు. డీన్ జి.విష్ణుమూర్తి, ఎస్ హెచ్ఆర్‌డి వ్యవస్థాపకులు వి.పవన్‌కుమార్, సదర్‌ల్యాండ్ టిఏజీ అధికారి డాక్టర్ లక్ష్మణ్‌కుమార్, టిఏఏ డిజిటల్ అసోసియేట్ డైరక్టర్ లావణ్యవల్లూరి, ఇవోక్ టెక్నాలజీస్ అసోసియేట్ డైరక్టర్ జితేంద్ర వంగాలు చర్చల్లో పాల్గొని విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విప్లవానికి అనుగుణంగా తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలి తదితర అంశాలపై విలువైన సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో డీన్ వి.విజయ్‌కుమార్, సమన్వయకర్త ఎన్.శంకర్, అధ్యాపకులు రాజశేఖర్‌రెడ్డి, సంధ్యారాణితో పాటు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి

చేవెళ్ల, మార్చి 26 ప్రభాతవార్త :

చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చేవెళ్ల మాజీ సర్పంచ్ దంపతులు బండారు శైలజా ఆగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో చేవెళ్ల ఎంపీ రంజీత్‌రెడ్డి,పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి,జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఉన్నారు.

కొత్తూర్‌లో ఘనంగా హోలీ సంబరాలు..